

# పిల్ల మెచ్చిన మొగుడు

"ఆరబంగి రొండక. వాడికి ఏ ళ్ళెం దేకి" అంది సుక్కమ్మ.

కళ్ళెఱ్ఱజేసి తల్లిని 'సుందగా సూసి'

"ఏంది నువ్వు కూసేది పొద్దస్తమానం పనేకి పొద్దస్తమానం కష్టాలకు పోతుంటా ఒకటే పోరుపెడ్తావా నువ్వు? వాడికే ఏం పనే! నీకంతకుముందే మతి ఎల్లేదు. పరిపోయిందిరా జతి, అత్తా అల్లుళ్ళు!" అంది రాజి కావడు కోపపట్టుకొని బకెట్ ను 'గభీలు'మని బావిలో పడేసి.

"ఓసి ఏం పోయ్యేకాలమే. అట్ల బాయిలో గభీల్మని ఎత్తి అబక్కటూ ఎస్కొత్తాడని. అ, యింకా కోం ఏంజే నువ్వంది! ఆడు నాఅల్లుడా! నాతల్లి అచ్చిందే వంటబడి! నా నిక్కి కిమ్మ నూరంటి మొగుడు రాడూ! ఇసిరి కసేసంటే ఇనిపి కొట్టుకూడా ఇకయి పోదూ. ఈ రొండకి ఇసిరి కూడా చేతకాదు. ఎట్లా బతికతాడో ఏం పాడో సచ్చుకినిగి!"

"వినమ్మ. సుద్దలకు పొమ్మంటే ఇంకో అవతారమే! పాడుమాటలు పొద్దున లేచి లేవంగానే, 'కుకుమ్మా' మని పెట్టుకోడిపాదిరి."

"ఏంజే... నువ్వు నన్ను గదమాయించేది? నియటా కూరుర్లని ఎందర్ని కూర్చే శానా! అబ్బ సెప్పాచ్చింది మాటావు. ఇట్లా తిక్క ముంజగవక ఆయాడంగి తొత్తు అట్ల నీరొంటపడి సచ్చేది! నకే... నే పోయుస్తా గాని, గొం చెంబుడుగ్గా తిండి సేసి పెట్టు. ఇయాల ఎంత సురుగ్గా వుంది. తొందరగ పోయి తొందరగ వొచ్చేద్దాము" అని కాత్తుఎసిరి...ముకేసుకొని కిందగా కదుస్తా పోయింది సుక్కమ్మ.

"ఏం తల్లిరా... బంగారు తల్లి... సోరు తప్పించి ఇంకేంపనలేదు" అనుకొంది రాజి.

వంటింట్లో పొయ్యిమూటిదా వుంటే, రంగడొచ్చాడు. వచ్చిరాగానే మూట పెద్దింట్లో పడేసి వచ్చి,

"పిల్లా" అని ఆపిల్ల జడ పట్టుకొన్నాడు. వంగి కూర్చున్నదల్లా విసురుగా లేచింది రాజి. ఆ లేవడంతో జడ పట్టు తప్పింది. రంగడి రెండె గుభేలు మంది.

"ఏందిరా నీయవ్వారం. ఒంటరిగా చూసి ఆడదాని జడపట్టుకొని యాందిరా నువ్వు చేసేది?" అని ముఖమంతా ఎఱ్ఱగా చేసుకొని ఉరిమి చూసింది రంగణ్ణి.

"అ... ఏమీ లేంది ఊరికే ఎగిరి పడ్తావెం?" అన్నాడు రంగడు.

"నీ కేమి. అవంటే నువ్వట్లా ఎదుర్ మొగం పెడ్తావే. అట్లా కాకుంటే నిన్ను పనికిరాని ఎదవనే సిఅమ్మ' అటిపోస్తోంది!" అంది రాజి.

ఈ మాటతో రంగడికి వొళ్ళంతా ఆనందంతో పులకించి పోయింది.

"హా! నువ్వు చెప్పేది రైటే. ఇంక ఇట్లా కాదులే. ఏయమ్మ అంతు తేలుస్తాలే!.. నువ్వు వూఁ అంటే చాలు, ఏ మన్నా చేసేస్తాను." అన్నాడు.

"అబ్బ! ఇంకేం!" అంది నవ్వుతూ రాజి.

'ఏ మనుకొన్నావో' అన్నట్లు చూసి రంగడు (పక్కకు వెళ్ళి మెడమీద చేయి వేసి "మంచిపిల్ల. మా రాజి ఏం సోగ్గావుంది!" అన్నాడు. అతడి వొళ్ళు వొణక సాగింది. గస రాసాగింది.

"ఏయ్.." అని అతడి చేతిని తీసి విసిరి కొట్టి నవ్వేసింది రాజి.

"పెద్ద మొగోడివిలే. పిల్లా... బయటికి" అని పిక్కమీద రెండు గుద్దులేసి బయటికి నెట్టింది.

"అగ్గి ముండ" అని గొణుక్కున్నాడు రంగడు. రాజి "ఎందిరా గొణిగేది!" అని

...యింది తీరిమి చూసేసరికి పెద్దింట్లోకి ...ల్తోన్నాడు రంగడు.

రాజి వంటముగించే సరికి చుక్కమ్మ పెద్ద ...మూట తీసుకొని వచ్చేసింది. వచ్చిన ...మంచీ, రంగణ్ణి దివిస్తూనే వుంది.

...వచ్చి రాగానే రంగణ్ణి చూసి, ఛీ...నీ ...బ్రతుకు పాడవ్వా" అని అంత పెద్ద మాటను ...భన్న" అని అతిడిమీద పడేసింది.

"వద్నా ప్రో...అమ్మో...అయ్యో..." అని లేచి వీధిలోకి పారిపోయ్నాడు. వీధిలో ఇంట్లోకి వస్తూ రాజి కనిపించింది.

"ఏం అట్లా అరిచావేం" అంది కోపంగా.

"అత్త...అత్త" అని గొణిగాడు రంగడు.

"ఏం... అత్తయితే చంపేస్తుందా? అట్లా భారతి పారిపోయిస్తావేం. ఇట్లా పరికి ఎదవ్వగవకే మా అమ్మ నిన్నట్లా కొదిరిన గొడ్డును తరిమినట్లు తరిమింది. పదా! లోపలికి పద," అన్నమయింది. తినేసి ఏటికి పోదాం. బేవా పొద్దుపోయింది" అని వీపు మీద తట్టి, ముందుకు తోసింది.

"ఇంట్లో తల్లి. వీధిలో కూతురు. ఇద్దరూ గయ్యాళి గంపలేరా తండ్రీ. పందు మాను కొని మా పూరికి పుదాయించేస్తాను" అన్నాడు లోపలికి కొస్తూ కొంచెం స్వగతంగా రంగడు.

"పోలే ఏంరా! నువ్వు వున్నా ఒకటే పోయినా ఒకటే. ఆకొన్నబట్టి నాయింట్లో వున్నావు. ఇంతవరకు సరిగా ఇత్తి తినడం నేతకాదు. తెల్లగా గుడ్డ వుతకడం నేతకాదు. నిద్రలేసోడా. పోరా నువ్వుపోతే ఈ కొంపకు పీడా పోదులుంది!" అని మాటకొచ్చింది.

అమ్మను దూరంగా లాగి—

"యిహా నిర్వాకం చేసేవులే! నాతేగాని లేకుంటే ఈ పాటికి వూరోదలి అలో లక్షణా అనిఅడవులు పటి పోయుందువు. మగదిక్కు లేని వాణ్ణి తెచ్చుకొని ఇప్పుడు వాణ్ణి మెత్త వాణ్ణిచేసి ఆడిస్తున్నావు. నువ్వే వాణ్ణి ఆడంగిని చేసింది. వాళ్ళమ్మగ్గాని తెలిస్తే నీజుట్టు పట్టుకొని చీపురుతో కొట్టుంది" అంది రంగడి ప్రక్క వకాల్తా పుచ్చుకొని రాజి.

"వాణ్ణి ఎవకేసుకొని రాబోకని ఎన్నిసార్లు నీకు చెప్పేది? వాళ్ళమ్మ వీడికన్నా ఇంకా పెద్దమ్మ, దానికి తూగు పేనో పడుమలేదో కూడా తెలు" అంది చుక్కమ్మ.

"ఇంక సరేలే యవ్వారం. గతికేసి ఏటికి పోదాం పదండి" అని ప్రశాంతమైన తన ముఖాన్ని రంగడికేసి త్రిప్పి చిరునవ్వు నవ్వుతూ రాజి వంటింట్లోకి వెళ్ళింది.

* * *

కొబురందుకొని కోకిలా వచ్చి వాలింది సుబ్బమ్మ. ఇక్కడ కొడుకు నిర్వాకం చూసి సిగ్గుపడింది. ప్రయోజకుడవుతాడని పంపిస్తే వంటల్లే తయారయిపోయి ఒకటే ఆడంగి మాటలు చేష్టలు వినడానికి చూట్టానికి రోతగా వున్నాయి. తల్లీ కూతుర్లు ఒకటే

# రాజేంద్ర

వాగుడుకాయలు. మగమహారాయుళ్ళతే పెత్తనం చెలాయిస్తూ రంగణ్ణో 'పెట్టమారి' వాడుగాచేసి ఆడిస్తున్నారు. అవన్నీ గమనించి, ఆ వేదనతో, ఎవరితో ఏమీ మాటాడక ముభావంగా వుండిపోయింది.

ఆ సాయంకాలం ఉతికిన బట్టలు గాడిదల మీదవేసి, వాటిమీద అజమాయిషీకి రంగణ్ణి వదిలి చుక్కమ్మ, రాజి త్వరగా ఇంటికి వచ్చేశారు.

వాళ్లను చూడగానే సుబ్బమ్మకు వళ్లు మండింది.

"కూతా ఎక్కడలేరూ... ఏం పిల్లా నీతరగా లేదికి?" అంది.

"ఏమొదినా...చేసాకోపంగా మాట్లాడుతున్నావూ! నీకొడుకేం జంతువా తోలేయడానికి?" అంది చుక్కమ్మ గట్టిగానే!

"వాడేం బికారి ఎదవా...తరిగా దవడానికి" అంది చురుగ్గా అత్తను చూసి రాజి.

"నేను సరిగానే చెప్తిన్నే! కాకుండా పోతే నీ మొగుడయ్యేవాణ్ణి వాడు ఎదవాఅద్దీ అంటావా ... ఇట్లాంటి గయ్యాళిని చస్తే నా కొడుక్కు చేసుకోను!" అని వైకి లేచింది సుబ్బమ్మ.


"ఏమన్నావమ్మా... తల్లీ... నీకొడుక్కి నా బంగారు బొమ్మ నివ్వనవా! మేమిచ్చి నీ కొడుకులాంటి కూలదు సాగనుకాదు ఇంక ఈ భూమండలంలో లేడని నీకాళ్లు పట్టుకొంటామనా! అవలలా ఆడంగి ఎదవకు పెళ్లేమిటికి హూ..." అని పిరట్లోకి పోయింది చుక్కమ్మ.

"ఏమన్నావే! ఎవరు ఆడంగి ఎదవ! వాడి మెత్తదనం చూసి...వాడికి ఈప్పిలను, అలిమాపించి కులుకు చూపించి నోరెత్తకుండా చేసి మీయిష్టం వచ్చినట్లు చేసి ఆడించి, మొద్దును చేసేసినారు" అంది.

"మేమేమీ చేయలేదు. నీ కొడుకు తత్వమే అంత!" అంది రాజి.

"నోరు మూయ్యవే యింకా. నువ్వూ ఆ తల్లికేం తీసిపోవులే! దరిద్రపు మొగం మళ్ళా మాట్లాడుతోంది" అని ముఖం చిట్లించి ఇంకో ప్రక్కకు త్రిప్పుకుంది.

"ఎవరూ దరిద్రపు మొగం. నీది దరిద్రపు మొగం. నీకొడుకుది దరిద్రపు మొగం. నాకేం లక్షణంగా ఉన్నా!" అని విగ్గరగా అంటూ



# ★ పిల్లమెచ్చినవాడు ★

మీ దిక్కొచ్చింది రాజీ.

"అయ్యో! గయ్యాళిగంపా! ఆకళ్లు అట్లా ఉండుతాయేమే! అవ్వ! మావాడే గాని నిన్ను చేసుకుంటే, వాణ్ణి, రెండు రోజులకు మరిపించేసి, కుక్కను చేసేసి రోజుకో ఎదవతో... కులికి..."

"అత్తా... పూరుకో యింక... జాస్తీ అయిపోతోంది నీకథ! నేనేం రంకులాడిని కాదు. నీకొడుకేం మాఅమ్మ అనేట్లు అడంగికాదు. బావ చాల మంచివాడత్తా" అంది రాజీ మెత్తగా.

"హా లే నీ వంగనాచికబుర్లు, నన్ను లాలించి వాణ్ణి చేసుకొని, వాణ్ణి నీ చేతిలో కీలుబొమ్మగా చేసుకొని, వాణ్ణి అడ్డుగా పెట్టుకొని తైతక్కలాడాలనుకొంటున్నావేమో. నా దగ్గర అవేం సాగవు. తెలిసిందా.


## సాంప్రదాయపు నాంది

ఏబదేండ్ల క్రితం, చోటానాగపూరు అరణ్యమందు భారతదేశపు ప్రథమ ఉక్కు కర్మాగారము రూపొందుచున్న దినాలలో, ప్రస్తుతం 87 ఏండ్ల వయస్సుగల సర్దార్ ప్రతాపసింగ్ ఘామా అచ్చటి క్రేన్లను, విద్యుచ్ఛక్తి యంత్రాలను పనిచేయుటకు తయారుగా ఉండేటట్లు సమకూరుస్తుండేవాడు.


నిర్మాణ కార్యక్రమమందు తండ్రి సహాయముచేసిన ఉక్కు కర్మాగారములో అతని కుమారుడు జ్వాలాసింగ్ చేరినాడు. అతడు తన అభిరుచిని సాంకేతిక తెలివితేటల ఆధారముతో కోకింగ్ పిట్ క్రేన్ల అభివృద్ధికి దోహదమిచ్చి, యజమానుల వద్దనుండి బహుమానము, మెషిన్ల ఉత్పత్తిదారులగు అమెరికనులనుండి మన్ననలు బడసినాడు.

జ్వాలాసింగ్ కుమారుడగు హరిసింగ్ కుటుంబపు సాంప్రదాయాన్ని చిన్నవయస్సులోనే దిద్దుకొన్నాడు. టాటా స్టీలువారి స్కెల్ప్ మిల్లులోని విద్యుచ్ఛక్తి పనివాడగు ఇతడు క్రేన్లను నడపగు పరిస్థితిలో మెలకువలు నేర్పుటకు హెచ్చువిద్య నభ్యసించుటకై జపానుకు ఈమధ్యనే పంపబడ్డాడు.

'పరిశ్రమ జీవనోపాధి మాత్రమే గాక జీవన పథముగూడా' అని తెలియజేయు జంషెడ్పురమునందు, ఈ విధముగా తెలివితేటల సాంప్రదాయమునకు పునాది వేయబడ్డది.

## జంషెడ్పురము

ఉక్కు నగరము



TN 4063

The Tata Iron and Steel Company Limited

ఇంక నీకో దండం. నీ తల్లికో దండం. రేపు వాణ్ణి పిలుచుకొని మా వూరికి పోతాం. వాలుగిళ్ళు పుణుక్కొని బతుకుతాం" అంది ఖచ్చితంగా సుబ్బమ్మ.

ఇంతలో గాడిదలు తలలూంచుకొని లోపలికి వచ్చాయి.

"వీట్ని తోలేసి ఎక్కడో కొత్తవాలకు పోయాడు. రానీ ఈ రోజు చెప్తాను" అంది చుక్కమ్మ.

"ఊరుకోమ్మా. అత్త వుందనికూడా లేకుండా ఒకటే వాగుతున్నావు' అంది రాజి.

"అననీ! ఇన్నాళ్లూ వాణ్ణి ఎట్లా చూసివాళో తెలుస్తావుంది. ముందు వాడు రానీ చెప్తాను. ఆడంగులకు లొంగిపోయి గవేయిపోయినాడు" అని వీధిలోకి వెళ్లింది సుబ్బమ్మ.

ఇదే విషయంమీద తల్లి కూతుళ్ళు బిగ్గరగా వాదులాడుకోసాగారు. వీధిలోంచి అంతా వింటూ —

"అవ్వ...రాతుస్సులా తంద్రీ" అనుకొంది "వాడొస్తే అయ్యవారింటికిపోయి అన్నం పేయించుక రమ్మను." అని రెండు గిన్నెలు బుట్టలో వేసుకొని రైతు లిండ్లకు అన్నానికి బయలుదేరింది చుక్కమ్మ. పోతూ పోతూ వీధిలో నిల్చున్న సుబ్బమ్మను వురిమి చూసింది.

"ఏమీ" అని కసురుకొంది సుబ్బమ్మ. చుక్కమ్మ ఇక తిరిగి చూడకుండా అదే... పోయింది.

మరికొన్ని నిముషాల్లో రంగడు వచ్చాడు.

"ఏమ్మా ఈడిలో నిల్చునున్నావు? అన్నం తిన్నా?" అన్నాడు.

"తిని...ఏడ్సినట్టే వుందిలే బతుకు. చిన్నప్పుడు ఎంత ధైర్యమంతుడివి ... ఇప్పుడు యిట్ల ఈ ఆడంగులకు అడకువై పోయి ఎంత పెద్దయిపోయినావు ... రంగా...పోనీ! ... ఆ పాపం ఆ తల్లీ కూతుళ్లే అనుభవిస్తారు. రేపు తెల్లారి లేవగానే మనం వూరుకెళ్లిపోదాం నువ్వొస్తే, పెద్దింటోళ్లు కూడా, ఇస్తిరి పెట్టి తీసిచ్చి, గుడ్డలు నానకేయిస్తామంటా వుండారు." అందామె.

"నేనొచ్చేసే... పాపం అత్తా, రాజీ... అల్లాడిపోతారు కదమ్మా! పాపం రాజిని అత్త సంపేస్తుందింక!" అన్నాడు రంగడు.

"నెత్తి మొత్తుకున్నట్టుందిలే. ఆ మాయదారి కూతురిమీద ఎంత జాలయ్యా నీకు. ఒక తికిమించిన దొంతి."

"పెద్దామె ఎటువంటిదైనా... నీ కోడలు చానా మంచి పిల్లమ్మా ...నీకు తెల్దులే..." అన్నాడు ఉత్సాహంతో వొప్పజెప్పే ధోరణిలో!

(46-వ పేజీ చూడండి)





రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥లవరకు వినండి.

**PAKCO పాకో** స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* ఫాస్ట్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

# ★ హరివంశము ★

(19-వ పేజీ తరువాయి)

వచ్చింది. ఇంతకంటే చెట్టిదం ఏమివుంది! సరే! మీరు ప్రేమించు కున్నారు. నేను కాదనను కాని మీరు చేసిన యీపని ఎట్లా చూచినా ధర్మం అనిపించుకోదు ఎప్పుడూ అది వేదసమ్మతం కాదు. వేదం బ్రాహ్మణుల అగ్నిసాక్షికమైన వివాహాన్నే విధించింది, ఇతర వివాహాలు చెల్లవు. అవి క్షత్రియులకు. నువ్వు వేదాన్ని క్రియలో దూషించావు. వాచా ఒక్క ఋక్కు కాద రాయణుణ్ణి దూషించగా అమోదించావు. నువ్వు ఇక వేద ధర్మం చెల్లుతున్న నేల్లో వుండడానికి తగవు. ఈ నీ ప్రేమికుడైన తీసుకొని యవనదేశాలకు వెళ్లు వేదాన్ని త్యజించిన క్షత్రియులు వాళ్ళు. అక్కడ మీరు యధేష్టంగా విహరించవచ్చు. ఈమెను నువ్వు అక్కడ వివాహమాడు. అది అక్కడ ధర్మమే కావచ్చు." శైశిరాయణుడు మాట్లాడలేదు. గోపాలి మాట్లాడలేదు. తక్కిన శ్రోతలు దిగ్భ్రాంతులైచూస్తూ నిలబడ్డారు గర్గుడు మళ్లీ అన్నాడు: "శైశిరాయణా! మీ యీ అధర్మసంపర్కంవల్ల పుట్టే శిశువువల్ల లోకాలకు ఎటువంటి ప్రళయాలు సంభవిస్తాయో! అదే నా విచారం ఇక మీరు వెళ్ళవచ్చు. నేను మధురకు పోతున్నాను. మీరుగూడా ఇప్పుడే బయలుదేరి వెళ్ళండి."

గర్గుడు తర్వాత నందుణ్ణి సంబోధించాడు. "నందా! నావలన నీ వ్రేపల్లెలో జరగరానిపని జరిగింది. దీనిఫలితం ఎట్లావుంటుందో నేను చెప్పలేను. మీరు జాగ్రత్త! మీ పిల్లలు జాగ్రత్త!! వీరిని జాగ్రత్తగా పంపించు. ఇక నేను వెళ్లి వస్తాను." తర్వాత గర్గుడు బయలు దేరాడు. నందుడు ఆయనకు కొంతమంది వ్రేతలను తోడు యిచ్చి ఆయన్ను సాగనంపి, తిరిగివచ్చాడు. గోపాలీ శైశిరాయణులు గర్గుని విడిదిఇచ్చిన కుటీరంలోనే కూర్చుని వున్నారు. నందునికి శైశి రాయణుణ్ణి చూడగా జాలివేసింది. గోపాలిని చూడగా జాలి వేసింది. ఊరంతా ఇంకా సద్దుమణిగేవుంది. తెల్లవారడానికి ఇంకా ఆలస్యంవుంది. ఇప్పుడు ఇక్కడ ఆలస్యం పనికిరాదు. నందుడు తన యింటికి వెళ్లాడు. యశోదను లేపాడు. జరిగిన సంగతి చెప్పాడు. వారిద్దరు కలిసి రోహిణీదేవిని నిద్ర లేపారు. ఆవిడకు చెప్పారు. ఆవిడ అన్నది: "నందా! గోపాలి వ్రేపల్లెకు ఆడ పడుచు. అది ప్రేమించినా బ్రాహ్మణుణ్ణి ప్రేమించింది. దాన్ని ఆడపడుచును పంపించినట్లు పంపించు." నందుడు "అమ్మా! అట్లాగే," నన్నాడు.

తెల్లవారేసరికి వ్రేపల్లె మామూలు వ్రేపల్లెగావుంది. ఎవ్వరికీ గోపాలి కన్పించలేదు. దాని సంగతే ఎవరికీ తెలియదు. నందుడు వారిని సాగనంపివచ్చి యమునరేవులో కాళ్లు కడుక్కుంటున్నాడు. యమున తనకు ఏమీ తెలియనట్లు, అసలు తన ఒడ్డున ఏమీ జరగనే లేదన్నట్లు, మందంగా, అందంగా, ఉదయవాయువులు లేపిన చిరు తరంగాల హొయలతో చందంగా, చిందులు త్రొక్కుకుంటూ, మందలను దాటుకుంటూ, ఎక్కడికో, ఎందుకో ప్రవహించు కుంటూ, చిరంతన యాత్రికురాలు, నిరంతరామ్రయమూర్తి, నందుని పాదాలను గలాగలా క్రమ్ముకుంటూ, జలజలా ముందుకు సాగిపోయింది. ★

# ★ పిల్లమెచ్చినవాడు ★

"నా కోడలంటావేమి? అదా నా కోడలు. ఆ గయ్యాళిగంప: తల్లి కమించిన ధనం! నన్ను ఒక రోజును తిక్కతించి దంపేసుదా" అని లోపలికి వెళ్లింది సుబ్బమ్మ.

"నీకు తెల్దులేమ్మా..." అంటూ రంగడూ లోపలికి వచ్చాడు.

చుక్కమ్మ అన్నం తీసుకొనిరాగానే అందరూ భోజనం చేశారు.

భోజనం చేస్తున్నప్పుడే... "నా కూతుర్ని నీ అడుంగికొడుక్కు యివ్వనని" చుక్కమ్మ, "నీ గయ్యాళిగంపను నా లక్షణమైన కొడుక్కు తీసుకోనని" సుబ్బమ్మ బిగ్గరగా అరుచుకొని శపథాలు చేసుకొన్నారు

తనకు రంగడికి ఇక పెళ్లి చేయరని రాణి దృఢపరుచుకొంది.

ఆ రాత్రి చుక్కమ్మ సుబ్బమ్మ బిగ్గరగా పోట్లాడుకొని అలసిపడుకొన్నారు.

ఉదయం లేవగానే కొడుకుకోసం చూసింది సుబ్బమ్మ. కొడుకును పిలుచుకొని పూరికెళ్లిపోవాలని ఆమె నిర్ణయించుకొంది.

కళ్ళు తెరవగానే రాణికోసం ప్రక్కకు చూసింది చుక్కమ్మ. ఇక రంగణ్ణి కన్నెత్తి కూడా చూడకని నిక్కచ్చిగా రాణికి చెప్పే యాలని తీర్మానించుకొందామె.

పక్కలో రాణి కనిపించలేదు. పెరట్లో వుందేమోనని వెళ్తే అక్కడా కనిపించ లేదు. వీధిలో నీళ్లుచల్లి ముగ్గులు పెడుతోం దేమోనని వీధిలోకి వెళ్లి చూసింది. అక్కడా కనపించలేదు

సుబ్బమ్మకూ కొడుకు కనిపించలేదు. ఇద్దరూ కంగారు పడినారు.

ఇంతలో ఎదురింటావిడ నిప్పుకోసం అక్కడికొచ్చి "ఏమమ్మా అట్లా దిగులుగా వున్నారూ?" అని అడిగింది.

"ఈ పిల్లెక్కడా అని చూస్తున్నా!" అంది చుక్కమ్మ.

"మా వాడెక్కడా అని చూస్తున్నాను" అంది సుబ్బమ్మ.

"ఇంకేం! నాకెప్పుడో తెలుసు! ఇదంతా ఈ సుబ్బమ్మచేసిన ఏర్పాటే. అన్నివిధాలా నిన్ను కష్టపెట్టాలనే ఈవిడ యెత్తు! ఆ రంగడూ పోచికోలుకబుర్లు చెప్తుంటాడని ఏమో అనుకున్నాంగానీ...గట్టివాడే మొత్తా నికి. మెల్లగా పిల్లనుకొస్తా లేవదీసుకు పోయాడు" అంది ఎదురింటావిడ బిగ్గరగా.

"అయ్యో ఆ గయ్యాళిపిల్లకోసం నేను పడిచచ్చానంటావమ్మా! అది నాకడప తొక్కితే పిప్పగలగొట్టేస్తాను. ఎంత నాతో ఒక్కమాటయినా అనకుండా ఎంతపని చేసేడూ?" అని రాగం తీసింది సుబ్బమ్మ.

"మంచి ఘటికుడే మొత్తానికి నీకొడుకు" అంది మళ్ళీ ఎదురింటావిడ.

"ఏదీ నా శ్రే! వాడి గటితనం నాకు తెల్దూ. వాడూ చవటసీనుగ! ఇంకా మా పిల్ల ఘటికురాలు.అదే లేవదీసుకొని పోయుం టుంది ఆ అడుంగివెధవని. బుద్ధిలేని కూతురే! ఇంకెక్కడా మొగుడే దొరకడని ఈ వెధ వని లేవదీసుకు పోయింది" అని విసురుగా లోపలికి వెళ్లిపోయింది చుక్కమ్మ.

"అగ్వా" అని ముక్కుమీద వేలేసు కొన్నారు మిగిలిన ఇద్దరున్నూ! ★

భార్యాభర్తలకి మాటా మాటా పెరిగింది. భర్త అగ్ని హోత్రావధానులయి "ఈ విధవ కొంపలో వుండడముకన్న సము ద్రములోపడి ఛావడం నయం." అని చరచర వెళ్ళి వీధితలుపు తీసేడు. పైన వర్షము పడుతోంది. తలుపువేసి నెమ్మదిగా తిరిగివచ్చి అన్నాడు. "నీ పుణ్యము పుచ్చింది. పైన వర్షము పడుతు న్నాది గాని లేకపోతే ఈపాటికి సముద్రంలో పడిపోయేవాణ్నే."

— బాబూరావు.